BHARATH SAMACHAR DIGITAL

1, ఫిబ్రవరి 2026, ఆదివారం

భారత్ సమాచార్

ఆదోనిని జిల్లాగా ప్రకటించాలని డిమాండ్



భారత్ సమాచార్, కర్నూలు జిల్లా: ఆదోని జిల్లా సాధన కోసం 78వ రోజు కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షకు ఆదోని డివిజన్ బీసీ ఫెడరేషన్ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. బీసీ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దస్తగిరి నాయుడు అధ్యక్షతన బీసీ నాయకులు దీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదోని, ఆలూరు, మంత్రాలయం, పత్తికొండ, ఎమ్మిగనూరు నియోజకవర్గాలు వెనుకబడిన ప్రాంతాలైనందున ఆదోని జిల్లా కేంద్రంగా కొత్త జిల్లా ప్రకటించాలని డిమాండ్ చేశారు. పలుమార్లు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీని కలిసినా ప్రభుత్వం స్పందించకపోవడం శోచనీయమని విమర్శించారు. వెంటనే ఆదోని జిల్లాను ప్రకటించకపోతే ఉద్యమాలు కొనసాగుతాయని, స్థానిక ఎన్నికల్లో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

© 2026 Bharath Samachar